
Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:

- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 03 ఆదివారం సంపుటి : 28 సంచిక : 261

# మున్సిపల్ స్థలాన్ని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా చూస్తాం




## - అపోహలను ఎవరూ నమ్మవద్దు
## - విలేకరుల సమావేశంలో స్పష్టం చేసిన అధికారులు

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 02): పట్టణ పరిధిలో కొండేపల్లి రోడ్ లోని సర్వే నెం.343ఏ నందలి 224.79 చ.మీ విస్తీర్ణం గల స్థలము విషయమై గత కొన్ని రోజులుగా మార్కాపురం పట్టణంలో వివధ రకాల పుకార్లు వ్యాపించి.నందున, ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు మార్కాపురం డి ఎస్ పి, సి ఐ, పట్టణ ఎస్సై, మార్కాపురం మున్సిపల్ కమీషనర్ లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ స్థల వివాదం విషయమై వివరణ ఇచ్చారు. డిఎస్పీ, సి ఐ, ఎస్సై,కమీషనర్ లు సదరు స్థలం ను సందర్శించి,అక్కడ ఉన్న హిందూ, ముస్లిం మత పెద్దల తో మాట్లాడామని తెలిపారు. వారు ఆ స్థలములో ఏ విధమైన ప్రార్ధనా మందిరాలు లేదా ఇతర కట్టడాలు చేయబోమని, ఆ స్థలము తో వారికి ఎలాంటి సంబంధము లేదని తీర్మానించి తెలిపారని డిఎస్పీ నాగరాజు అన్నారు. సదరు స్థలము విషయంలో ఎవరూ ఏ విధమైన ఆందోళనలు చెందవద్దని, ఆ స్థలమును ప్రభుత్వేతర కార్యక్రమాలకు కాకుండా,కేవలం మార్కాపురం మునిసిపాలిటి ఆధీనములో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధముగా చూస్తామని,దీనికి సంబందించి ఎలాంటి పుకార్లను నమ్మవద్దని అధికారులు కోరారు.ఈసమావేశంలో డిఎస్పీ నాగరాజు,సి ఐ సుబ్బారావు,కమీషనర్ నారాయణరావులు ఉన్నారు.

# నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గా చిలక అనిల్



2లో

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(నవంబర్ 02): నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గా డాక్టర్ చిలక అనిల్ కుమార్ ను నియమించారు.ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల, ప్రకటించారు. చిలకా, ఆంధ్రప్రదేశ్

# మంగళకుంట సర్పంచ్ పిన్నిక శారద మృతి



అగ్ని న్యూస్,తర్లుపాడు(నవంబర్ 02): మండలం లోని మంగళకుంట గ్రామ సర్పంచ్ పిన్నిక శారద శనివారం మృతి చెందారు. ఆమె కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతు హైదరాబాద్ లో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. హైదరాబాద్ నుండి

2లో

# గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ మన లక్ష్యం



## - కలెక్టర్ తమీమ్ అన్సారియా

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని సంతనూతలపాడు మండలం మద్దులూరు గ్రామం లో మిషన్ పాట్ హెూల్ ఫ్రీ - ఎపి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా, శాసన సభ్యులు బి.ఎన్ విజయకుమార్ తో కలసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పాట్ హెూల్ ఫ్రీ రోడ్స్ అనే కార్యక్రమాన్ని అనకాపల్లిలో ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాల్లో పాట్ హెూల్ ఫ్రీ క్యాంపెయిన్ జరుగుచున్నదని, అందులో భాగంగా

2లో

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గా చిలక అనిల్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఉన్నారు.నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జిగా ఎంపికకావడంతో నాయకులు అభినందించారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తెస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ మన లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

సంతనూతలపాడు మండలం, మద్దులూరు గ్రామంలో రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ రాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, మున్సిపల్ రోడ్లు, జాతీయ రహదారులకు సంబంధించి ఎక్కడెక్కడ గుంతలు పడి దెబ్బ తిన్నాయో గుర్తించి రానున్న రెండు నెలల్లో ఒక మిషన్ మోడ్ లో ఆ గుంతలకు మరమ్మతులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్ల కు సంబంధించి వంద పనులకు 13 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులకు టెండర్స్ పిలిచి శనివారం నుండి పనులు ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అలాగే మరమ్మతులు చేపట్టాల్సిన పంచాయతీ రాజ్ రోడ్లను కూడా గుర్తించి రానున్న రెండు నెలల కాలంలో మిషన్ మోడ్ లో ఆ పనులను కూడా చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. శాసన సభ్యులు బి.ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు పడి దెబ్బతిన్న ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లన్నింటికి మరమ్మతులు చేపట్టాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మిషన్ పాట్ హెూల్ ఫ్రీ – ఎపి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మద్దులూరు గ్రామంలో దెబ్బతిన్న రోడ్డును 20 లక్షల రూపాయలతో మరమ్మతు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ నియోజక వర్గం లోని చీమకుర్తి దగ్గర దెబ్బతిన్న రహదారిని కూడా కోటి పది లక్షల రూపాయలతో రోడ్డు మరమ్మతు పనులను, రానున్న పది రోజుల్లో చేపట్టనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ దేవానందం, ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, తహసిల్దార్ ఆదిలక్ష్మి, గ్రామ సర్పంచ్ శైలజ, ఈ ఈ గోపి నాయక్, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళకుంట సర్పంచ్ పిన్నిక శారద మృతి

మొదటి పేజీ తరువాయి

పార్ధివ దేహాన్ని మంగళకుంట కు తీసుకురానున్నారు,ఆదివారంస్వగ్రామం అయిన మంగళకుంట లో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. సర్పంచ్ మృతి విషయం తెలుసుకున్న మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు, గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి కెపి నాగార్జున రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె మృతికి తమ సంతాపాన్ని తెలియజేశారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## జమ్ము కాశ్మీర్ లో ఏపీ విద్యార్థులు దుర్మరణం



వెంకట ఆనందరెడ్డి (ఫైల్) కావ్య (ఫైల్)

అగ్ని న్యూస్, గిద్దలూరు నవంబర్ 02): జమ్ముకశ్మీర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన ఇద్దరు బీటెక్ విద్యార్థులు దుర్మరణం చెందారు. కారు అదుపు తప్పి లోయలో పడిన ఘటనలో మొత్తం నలుగురు మృతి చెందగా.. వారిలో వీరిద్దరూ ఉన్నారు. మృతులు కర్నూలు జిల్లా పత్తికొండ కు చెందిన ఆనంద రెడ్డి (21), ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని శ్రీరాంనగర్‌కు చెందిన కావ్య రెడ్డి (19)గా గుర్తించారు. పంజాబ్ లోని లవ్‌వీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో వీరిద్దరూ బీటెక్ చదువుతున్నారు.గిద్దలూరు విద్యార్థిని మృతి తో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి .

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



అగ్ని న్యూస్, తర్లుపాడు (నవంబర్ 02): తర్లుపాడు నుండి మార్కాపురం రైల్వేస్టేషన్ కు వెళ్లే మధ్యలో సూరేపల్లి రైల్వే గెట్ సమీపంలో రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. మృతుడు ఎవరనేది ఇంకా తెలియాల్సి ఉంది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి రైలు కింద పడి చనిపోయినట్లు భావిస్తున్నారు.

## ఒంగోలు వెళ్లి పెన్షన్ డబ్బులు అందచేత



అగ్ని న్యూస్,కొనకనమిట్ల (నవంబర్ 02): మండలంలోని రేగుమాను పల్లి గ్రామ పంచాయితీ గుర్రాల మడుగు గ్రావానికి చెందిన యద్దనపూడి చెన్నమ్మ వితంతు పెన్షన్ దారి. ఇటీవల 3 రోజుల క్రితం అనారోగ్యానికి గురై ఒంగోలు లో ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం స్థానిక టీడీపీ నాయకుల ద్వారా తెలుసుకున్న డిజిటల్ అసిస్టెంట్ బోయజ్, ఒంగోలు వెళ్లి ఆమెకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకులు, ఉన్నతాధికారులు ఆయనను అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పసికందు ను హత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి



- బీసీవై పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రావెళ్ల భాగ్యలక్ష్మి

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 02): తిరుపతి జిల్లా వడ్లమాల పేట మండలంలో మూడేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీవై పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి రావెళ్ల భాగ్యలక్ష్మి అన్నారు. రాష్ట్రంలో చిన్నారుల నుంచి వయోవృద్ధుల వరకు రక్షణ లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్న కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. నాడు జగన్ ప్రభుత్వంలో తాడేపల్లి ప్యాలెస్ పక్కనే ఎన్నో అఘాయిత్యాలు జరిగాయని, అదే రీతిలో నేడు కూటమి హయాంలో ఆడపిల్లలపై ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. అభం శుభం తెలియని చిన్నారికి చాక్లెట్ల ఆశ చూపి దారుణానికి పాల్పడడం హేయమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఇటువంటి ఘోరాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత స్వప్నికకు ఘన సత్కారం చేసిన మాదిగ ఉద్యోగ సంఘం




అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 02 ): పట్టణానికి చెందిన కొండెపోగు స్వప్నిక (తండ్రి లివింగ్స్టన్) (క్రోచెడ్స్ ) అల్లికలలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా గిన్నీస్ బుక్ అవార్డు గ్రహీత స్వప్నికను మార్కాపురం మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఘనంగా సత్కరించి, దుశ్శాలువాలతో, మెమొంటోలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బీ. జీవరత్నం, మార్కాపురం శాఖ ప్రెసిడెంట్ ఎం. ఏలియా, సెక్రెటరీ ఆర్. సంజీవరావు. కోశాధికారి.యం.ప్రసాద్, రాష్ట్ర నెంబర్ సి.ఎస్. కుమార్, స్టేట్ మెంబర్ పందిటి కాశీ రావు, గౌరవ అధ్యక్షులు ఆనోజ్ రావు, వైస్ ప్రెసిడెంట్ కొండయ్య, రిటైర్డ్ ఎమ్మార్వో,జి. జైపాల్, మరియు ఎం ఈ ఎఫ్ ఎంఆర్పిఎస్ ఎంఎస్పి కార్యవర్గ సభ్యులు స్వప్నిక కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని ఆమెను అభినందించారు.

# అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న అంకయ్య కు పెన్షన్ అందచేత



అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 02): గత కొంతకాలం నుండి షుగర్ తో బాధపడుతూ ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ లో ఒక కాలు తొలగించబడి మంచం మీద నుండి కదలలేక బాధపడుతున్న నుసుము అంకయ్యకు పెదారికట్ల గ్రామం సచివాలయంలో ఇంజనీర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న సుబ్బరామిరెడ్డి, శనివారం నేరుగా ఒంగోల్ సంఘమిత్ర హాస్పిటల్ కి వెళ్లి పింఛన్ అందజేయడం జరిగింది.మంచం మీద నుండి కదలలేక పింఛన్ తీసుకోవడానికి వెళ్లలేక బాధపడుతున్న అంకయ్యకు పెన్షన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని టిఫిన్స్ మందులకు ఉపయోగకరంగా ఉంటుందని కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

# ఆక్రమణదారులకు నోటీసులు అందించిన అధికారులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 02): నగర పంచాయతీ లోని ఎన్ హెచ్ -544డి జాతీయ రహదారి కి ఇరువైపులా మున్సిపల్ డ్రైనేజీ కాలువలు, రోడ్డు ను కొంత మంది ఆక్రమించుకొని రేకుల షెడ్లు, బంకులు ఏర్పాటు నిర్మాణం ఏర్పాటు చేశారు. దీని వలన వాహనదారులకు పాదచారులకు, పారిశుధ్య కార్మికులకు కాలువల శుభ్రం చేయు విషయంలో ఇబ్బందిగా ఉందని మున్సిపల్ చట్టం 1965 నందలి 189 కి విరుద్ధంగా ఆక్రమణలు చేసి ఉన్నారని నోటీసులు అందజేశారు. సదరు ఆక్రమణలపై ఈ నోటీసులు అందిన 07 రోజుల లోపు తొలగించాలని నగర పంచాయతీ అధికారులు నోటీసులు అందజేశారు. సదరు ఆక్రమణలు నోటీసులు అందిన తర్వాత తొలగించని ఎడల మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడుతుందని అధికారులు తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth



## డిసెంబర్ చివరి నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 02):డిసెంబర్ చివరి నాటికి లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని గృహనిర్మాణ శాఖ జిల్లా ప్రధాన హౌసింగ్ అధికారి పెరుగు శ్రీనివాస ప్రసాద్ లబ్దిదారులకు తెలిపారు.శనివారం గిద్దలూరు నగర పంచాయితీ లోని 4 లేఅవుట్లను గిద్దలూరు మున్సిపల్ కమీషనర్ వెంకట దాసు తో కలిసి సందర్శించి లబ్దిదారులతో మాట్లాడారు.నిర్మాణంలో ఆగిపోయిన గృహాలకు నిర్మాణమునకు అవసరమయ్యే స్టీలు, సిమెంటు, ఇసుక స్టాకు అందుబాటులో ఉన్నదని, కావున దానిని ఉపయోగించుకొని త్వరితగతిన ఇళ్ళు పూర్తి చేసుకోవాలని సూచనలు చేశారు. ప్రస్తుతం మంజూరు అయిన గృహాలకు నూతన యూనిట్ విలువ వర్తించదని ఈ గృహాలు అన్ని 1.80 లక్షల రూపాయలు మాత్రమే వర్తించును అని తెలిపారు అలాగే లేఅవుట్ల సందర్శన అనంతరం సిబ్బందితో గిద్దలూరు మండల ప్రజాపరిషత్ అధికారి మీటింగ్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు.నిర్మాణంలో ఆగిపోయిన అన్ని ఇల్లు డిసెంబరు 2024 లోపు పూర్తిచేయాలని, ఆ తరువాత పూర్తి చేసినప్పటికీ వారికి బిల్లులు మంజూరు చేసే అవకాశం ఉండదు అని తెలిపారు.త్వరలో ప్రారంభం కానున్న పి యం ఏ వై 2 గ్రామీణ పథకం గురించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు హౌసింగ్ డి ఈ ఖదీర్ బాషా, ఆరు మండలాల ఏ ఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు హాజరయ్యారు.

## రోడ్లపై గోవులు కనిపిస్తే గోశాలకే




### - గోవుల యజమానులకు ఎస్సై హెచ్చరిక

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 02): రోడ్లపై గోవులు కనిపిస్తే గోశాలకు తరలిస్తామని ఎస్ ఐ కే సురేష్ గోవుల పెంపకం దారులను హెచ్చరించారు. పట్టణంలోని రోడ్లపై ఉదయం, రాత్రి సమయంలో చాలా ఆవులు, కోడెలు రోడ్డు మీద ఉండి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయని ఆ ఆవులకు సందించిన యజమానులు ఆ గోవులను 3 రోజులలో వారి ఇంటి వద్ద కట్టివేసుకోవాలని తెలిపారు. ఒక వేళ 3 రోజులు తరువాత ఆ గోవులు రోడ్డు మీద ఉండి ట్రాఫిక్ అంతరాయం కలిగించినచో ఆ గోవులను గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు.




## పూడిక తీశారు.. తరలించడం మరిచారు

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 02): పట్టణంలోని నల్లబండ బజారు, పాములపల్లే రోడ్ సెయింట్ పాల్ స్కూల్ దారి బ్రిడ్జి దగ్గర గల కాలువలో పూడిక తీశారు. కానీ ఆ పూడికతీతను కాంట్రక్టర్ పూర్తిగా ట్రాక్టర్ తో తరలించ కుండా జెసిబి తో రోడ్ పక్కకు తోసి కాలం గడుపుతున్నాడు. కాలువ పూడిక తీత తీసి నెల రోజులు దాటినా పూడికను తరలించక పోవడంతో చుట్టు ప్రక్కల ఉన్న ప్రజలు దోమల బాధ తో నరక యాతన పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.




## బొమ్మలాపురం బెల్ట్ షాపుపై దాడి


అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల(నవంబర్ 02): పెద్ద దోర్నాల మండలం బొమ్మలాపురం లో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారని సమాచారంతో ఎస్సై వి మహేష్ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించడం జరిగింది. తనిఖీ లో భాగంగా తిరుపతమ్మ అనే మహిళ మద్యం అమ్ముతున్నట్లు తెలియగా ఆమె వద్ద నుండి 21( 180.యం. యల్) బాటిల్ సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## నవంబర్ 6 న టీటీడీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

(అగ్ని ప్రతినిధి , అమరావతి)టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం చేసే ముహూర్తం ఖరారు అయింది. తిరుమలలో ఈ నెల 6వ తేదిన టీటీడీ పాలకమండలి ఛైర్మన్ గా ఆయన ప్రమాణ స్వీకారం ఉంటుంది. 29 మంది సభ్యులతో నూతన పాలక మండలిని నియమిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది..ఇక తిరుపతి ఎమ్మెల్యే సభ్యత్వంపై అనిశ్చితి కొనసాగుతోంది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




# డిసెంబరు 1 వరకు కార్తీక మాసోత్సవాలు

(అగ్ని ప్రతినిధి, శ్రీశైలం)కార్తీక మాసమంతా భక్తుల రద్దీ కారణంగా గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. నవంబర్ 2 నుంచి డిసెంబర్ 1 వ తేదీ వరకు కార్తీక మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రద్దీ రోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేస్తామని స్పష్టంచేశారు.సాధారణ రోజులలో నిర్దిష్ట వేళలో మూడువిడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకాలు ఉంటాయని పేర్కొన్నారు.సాధారణ రోజులలో నిర్ధిష్ట వేళలో మూడు విడతలుగా స్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం ఉంటుంది అని అన్నారుకార్తీక సోమవారాలలో లక్ష దీపోత్సవం,పుష్కరిణి హారతి ఏర్పాటు చేసినట్లు ఈఓ తెలిపారు. నవంబరు 15 వ తేదీ కార్తీక పౌర్ణమి రోజున పుణ్య నదీ హారతి, జ్వాలాతోరణం కన్నులపండువగా నిర్వహిస్తామన్నారు.

# మూడేళ్ల బాలికపై అత్యాచార ఘటనపై హెూంమంత్రి అనిత దిగ్భ్రాంతి



## - నిందితుడ్ని వెంటనే అరెస్టు చేయాలని హెూంమంత్రి ఆదేశం

(అగ్ని ప్రతినిధి,అమరావతి)తిరుపతి జిల్లా లోని వడమాలపేట మండలం ఏఎం పేట ఎస్టీ కాలనీలో మూడేళ్ల బాలికపై అత్యాచారం, హత్య ఘటనపై హెూంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని చిన్నారికి చాక్లెట్లు ఆశ చూపి దారుణానికి పాల్పడడం హేయమన్నారు. ఘటనలో నిందితుడ్ని వెంటనే అరెస్టు చేయాలని పోలీసులను ఆదేశించినట్టు తెలిపారు. మృతి చెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.



## ఆక్రమణల తొలగింపు..కనిగిరి లో ఉద్రిక్తత



### - మున్సిపల్ అధికారులు, వర్తకుల మధ్య ఘర్షణ

అగ్ని న్యూస్,కనిగిరి(నవంబర్ 02): కనిగిరి పట్టణం లో మునిసిపల్ అధికారులు ఆక్రమణల తొలగించే పని శనివారం ప్రారంభించారు. పట్టణం లోని బసవయ్య చౌక్ నుండి బొడ్డు చావిడి వరకు రహదారి విస్తరణలో భాగంగా మున్సిపల్ కమిషనర్ కే డానియల్ జోసెఫ్ ఆదేశాల మేరకు టిపిఎస్ స్వర్ణ కుమార్ ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలగింపును ప్రారంభించారు. దీంతో అధికారులకు, వర్తకులకు ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. వ్యాపారులు ఆక్రమణ తొలగింపును అడ్డుకున్నారు. ఈ సందర్భంగా టిపిఎస్ స్వర్ణ కుమార్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కొరకు తమ వంతు సహకారం అందించాలని వ్యాపారస్తులను కోరారు. పోలీసులు వచ్చి వ్యాపారస్తులతో మాట్లాడారు. మొత్తం మీద ప్రశాంత వాతావరణంలో ఆక్రమణలు తొలగించటం ప్రారంభించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు రెండు జెసిబి లతో రోడ్డుకు ఇరువైపు ఉన్న మెట్లు, కాలవలు పై ఉన్నటువంటి రాళ్లు తొలగించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీరామ్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ప్రారంభం




అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 02):మార్కాపురం నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించడం తో రాష్ట్రంలో ఈ కార్యక్రమం పలు ప్రాంతాల్లో నిర్వహించారు. మండలం లోని రాయవరం వద్ద గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ను టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారులను ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు.కూటమి ప్రభుత్వం రహదారుల ఆధునీకరణ కోసం కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాకర్ల శ్రీనివాసులు, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, మొద్దు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ఖాద్రీనృసింహుశుని దర్శనానికి భక్తుల రద్దీ




(అగ్ని ప్రతినిధి,కదిరి)నవ నరసింహుని క్షేత్రములలో కెల్ల భక్త ప్రహ్లోద సమేతముగా స్వయంభూగా వేలశియున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయము. అనంతపురం జిల్లాలో ఉన్న కదిరి పట్టణం లో ఈ ఆలయం ఉన్నది. చారిత్రాత్మకంగా వాసికెక్కిన ప్రశిద్ధమైన వైష్ణవ క్షేత్రం. శుభకరమైన కార్తీక మాసం,మొదటి శనివారము రోజున, వారంతపు శెలవులు సందర్భముగా శ్రీ ఖాద్రీ నృసింహుని దర్శనమునకు భక్తులు పోటెత్తారు. శ్రీ స్వామి వారి దర్శనార్థము తెల్లవారు ఝూము నుండి భక్తులు బారులు తీరారు. స్వామి ఇంటి ఇలవెల్పు గా వుండే కర్నాటక రాష్ట్రములోని వివిధ ప్రాంతముల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడం తో ఆలయ ప్రాంగణం భక్తుల రద్దితో క్కికిరిసి పోయింది. ప్రాంగణముతో పాటు తీరుమాడ వీధుల్లో కూడా భక్తులు కిక్కిరిసి పోయారు.






తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)